ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# ఐసీఎంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



ఐసీఏమ్‌లో యోగాసనాలు వేస్తున్న సిబ్బంది

రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రభ న్యూస్): రాజేంద్రనగర్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్ మెంట్ (ఐ.సి.ఎం) ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా అభ్యసన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర గురువు పాల్గొని యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ... నిరంతర యోగాసన అభ్యసన వల్ల వ్యక్తుల్లో మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుందని, వారి పనితీరులో, జీవన శైలిలో ఒక గొప్ప మార్పుని గమనించవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గణేషన్ డైరెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.